క్లుప్తంగా

నేడు రక్తదాన శిబిరం

మోత్కూరు :డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాతృదేవోభవ-పితృదేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మేడేను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మే డేను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ అన్నారు. గురువారం భువనగిరిలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఐ ఇంటింటి కార్యక్రమాన్ని ఏఐటీయూసీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశం, భాస్కర్, బాబు, నరేష్, ముత్తాజ్, బాలు, చాంద్, రాజు, పాండు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీ కండువా కప్పుతున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి : మండలంలోని గంగసానిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటేష్, మల్లేష్, స్వామి, సత్యనారాయణ, వెంకటేష్, జాఫర్‌లు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నగేష్, ఆనంద్, ఆంజనేయులు, నర్సింహ, సాయి తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మచ్చ పాండు, ఉపాధ్యక్షుడిగా కదారి చందు, ప్రధాన కార్యదర్శిగా ఉడుత కార్తీక్, కార్యదర్శిగా మోత్కుపల్లి యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు వెంకటేశం, ఎలిమినేటి కృష్ణారెడ్డి, వీరస్వామి, జంగయ్య, పాశం శివానంద్, అదినారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న జడ్జీ ప్రదీప్‌కుమార్

రామన్నపేట : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రామన్నపేట జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం నీర్నెముల గ్రామంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమస్యలను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్యాల సుజాత, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్‌లు జడ్జీని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీశైలం, మొగులయ్య, దినేష్‌కుమార్, వెంకట్‌రెడ్డి, లింగయ్య, శ్రవన్ కుమార్, సాయిరాం, ఎస్ఐ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ అనిత సత్యప్రకాష్ మహేష్ ఉన్నారు.

17న మెగా జాబ్ మేళా

భువనగిరి : ఈ నెల 17న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సిద్దార్థ ఐటీఐ ప్రిన్సిపల్ కట్ట మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కళాశాలలో ఉదయం 10 గంటలకు మల్టీనేషనల్ కంపెనీల్లో పనిచేయడానికి ఆసక్తి కలిగిన ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానికల్ చేసి ఉండాలన్నారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు సకాలంలో విద్యా ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 9848571409, 9848228052లను సంప్రదించాలన్నారు.

16న ప్రవేశ పరీక్ష

బొమ్మలరామారం : మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6, 7,8,9,10వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ అంబటి శోభరాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని 17వ వార్డులో గురువారం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, గోపగోని లక్ష్మణ్, మల్లేష్, సురేందర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేప రాజు, లక్ష్మణ్, వెల్తూరి జంగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

బీబీనగర్: మండల కేంద్రంలోని ముస్లింలకు గురువారం టైగర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, వార్డు సభ్యులు పంజాల సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఉప సర్పంచ్ దస్తగిరి, మండల కోఆప్షన్ సభ్యులు అక్బర్, అస్గర్ అలీ, మోయిన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా నిలిచిన బ్రిడ్జి పనులు

- శివారెడ్డిగూడెం- దంతూర్ గ్రామాల మధ్య చేపట్టిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం
- బిల్లులు రాకపోవడంతో పిల్లర్ల దశలో పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్



పిల్లర్ల దశలో బ్రిడ్జి నిర్మాణ పనులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం -రెడ్డినగర్(దంతూర్) గ్రామాల మధ్య చిన్నేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మండలంలోని శివారెడ్డిగూడెం, ధర్మారెడ్డిపల్లి, వంకమామిడి, దంతూర్, రెడ్డిబావి తదితర గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రావడానికి ఇదే ప్రధానమార్గం. ఈ గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో పాటు వర్షాకాలంలో లోలెవల్ బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రూ.6.22కోట్లు మంజూరు

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద రూ.6.22 కోట్లు మంజూరు చేసింది. బ్రిడ్జి నిర్మాణ పనులకు పనులకు 2021 సెప్టెంబర్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కాగా సదరు కాంట్రాక్టర్ 2022 జనవరిలో నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ త్వరగతిన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడంతో పిల్లర్ల దశలోనే పనులు ఆగిపోయాయి. వాగుపై 153.23 మీటర్లు పొడవు, 10 పిల్లర్లు నిర్మించాల్సి ఉంది. కాగా 3 పిల్లర్లు నిర్మించి బిల్లులు రావడం లేదని సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలో వదిలేశాడు. అగ్రిమెంట్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 4 తేదీలోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాల్సి ఉండగా ఇంకా బ్రిడ్జి పిల్లర్ల నిర్మాణ దశలోనే ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

త్వరగా పనులు పూర్తి చేయాలి



గ్రామాల మధ్య చిన్నేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. వర్షాకాలం వస్తే ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నాం

– పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్, శివారెడ్డిగూడెం

కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం



బ్రిడ్జి నిర్మాణ పనులు 20 శాతం పూర్తయ్యాయి. పేమెంట్ జాప్యం అవుతుందని కాంట్రాక్టర్ పనులను నిలిపివేశాడు. దీంతో అగ్రిమెంట్ గడువులోగ బ్రిడ్జిపూర్తి చేయాలని నోటీసులు ఇచ్చాం. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కాంట్రాక్టర్ నాలుగైదు రోజుల్లో పనులు చేపడతానని చెప్పారు. పనులు పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నాం.

– వెంకటేశం, పీఆర్ ఏఈ, భూదాన్‌పోచంపల్లి

నాంచారమ్మ జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గురువారం ఎరుకల నాంచారమ్మ జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. అనంతరం పూజలు నిర్వహించారు. మే 1 నుంచి 5వ తేదీ వరకు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న జాతరకు అన్ని ఏర్పాట్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ వీరాబాయి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ అందెల హరీష్, ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మన్, ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, ఎరుకల సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్, ప్రధానకార్యదర్శి కుతాడి యాదగిరి, కేంసారం నాగులు, మల్లేశ్, కుతాడి విశ్వనాథ్, కుతాడి మహేశ్, భాస్కర్, యాదగిరి, రాజు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి కోతలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించాల్సి వస్తుందన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, అంజయ్య, ఖలీల్, బత్తిని భిక్షం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. గురువారం మండలంలోని తుక్కాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. వరి కోతలు ప్రారంభించి నెల రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. రైతులు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లెల శ్రీశైలం, బుగ్గ రాములు, మల్లేశం, పరుశరాములు, భారతమ్మ, వీరారెడ్డి, సుగుణమ్మ, నాగమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

భువనగిరిటౌన్ : మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుగ్గ నవీన్, కార్యదర్శి గడ్డం వెంకటేశం అన్నారు. గురువారం భువనగిరి పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. మనువాద రాజ్యాంగాన్ని భారత దేశంలో అమలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై మైనార్టీలపై దాడులు అరికట్టేందుకు అంబేడ్కర్ ఆశయాల బాటలో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనం రాజు, సందేల రాజేష్, కవుడే సురేష్, మధుకృష్ణ, బాలకృష్ణ, రాజేష్, మల్లేష్, రాజు, సలీం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఈ నెల 14 నుంచి నిర్వహించనున్న ఇంటింటా సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడళ్ల నాగభూషణం, నాయకులు పబ్బు యాదయ్య, నర్సింహ, కొమ్ము బాల్‌నర్సింహ, గోపాల్, కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న రామచంద్రయ్య

మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు చేపట్టాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్, ఐకేపీ, సింగిల్‌విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. రూ.లక్ష లోపు ఉన్న పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జ్ గౌరు శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షుడు బయ్యని రాజు, కార్యదర్శి సజ్జనం మనోహర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నల్ల మాసిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పోచం సోమయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి చొల్లేటి నరేష్, నాయకులు కన్నెబోయిన కృష్ణ, చేకూరి మల్లేష్, వంగాల శ్రీను, కందుకూరి ప్రకాష్, నల్లపోగుల వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, జినుకల మల్లయ్య, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

రాయితీ బస్‌పాస్‌లు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రలోని చేనేత టై అండ్ డై అసోసియేషన్, హైదబాద్‌లోని టీఎస్ఆర్టీసీ బస్ భవన్ ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులకు రాయితీ సిటీ బస్‌పాస్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది దివ్యాంగులకు సిటీ అర్బన్ బస్‌పాలతో పాటు 40 మందికి జిల్లా బస్ పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్, భారత లవకుమార్, దోర్నాల శేషగిరి, భోగ విష్ణు, నర్సింహ, ముస్కూరి నర్సింహ, సీత భవానీ, సీత లక్ష్మణ్, తాటి గిరిబాబు, గంజి బాలరాజు, ఆర్టీసీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, రవీందర్, శ్రీనివాస్, పెండెం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఉదయ్ కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సైబర్ నేరాలు, దొంగతనాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరుశురాములు శ్రీహరి, జనార్దన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, బాలరాజు, పాండు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సీపీఆర్ విధానంపై ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ శ్రీవాణి, యాదగిరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం

రామన్నపేట : ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కంచి రవికుమార్ తెలిపారు.టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం రామన్నపేటలో యూనియన్ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ సిలువేరు అనిల్‌కుమార్, శ్రీలత, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

రామన్నపేట : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కో కన్వీనర్ సుక్క శ్రవణ్ కోరారు. గురువారం జరిగిన ఉత్సవ సన్నాహక సమావేశంలో వారు పాల్గొని ట్లాడారు. ఈ సమావేశంలో విజయ్, అశోక్, నరేందర్, సైదులు, చిరంజీవి, నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని ముల్కలపల్లిలో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఎంపీటీసీ సభ్యులు ప్రతిభారాజేశ్‌నాయక్, జేతురాం తండ సర్పంచ్ లలితదేవేందర్‌నాయక్, కార్యదర్శి నాగరాజు, బాలుయాదవ్, గణేష్‌యాదవ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులపై తేనెటీగల దాడి

మోత్కూరు: మోత్కూరు జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పలువురు విద్యార్థులపై తేనెటీగలు దాడి చేశాయి. వివరాలు.. గురువారం ఉదయం 8.30గంటల సమయంలో కొంతమంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాల ఆవరణలోకి చేరుకున్నారు. ఇంతలో ఓ విద్యార్థి ఆవరణలోని మర్రి చెట్టుపై ఉన్న తేనెటీగల పైకి రాయి విసిరాడు. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు విద్యార్థులపై దాడి చేశాయి. 9వ తరగతి విద్యార్థి గణేష్‌ను తేనేటీగలు తీవ్రంగా కుట్టడంతో వెంటనే అతడిని పాఠశాల సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. 6వ తరగతి విద్యార్థులు ఈశ్వర్, నాగచైతన్య, ఉదయ్, ఎస్‌కే ముబీన్, 7వ తరగతి విద్యార్థులు శృతి, శివప్రసాద్, కళాధర్, జశ్వంత్, నవదీప్, శివరామ్‌ను తేనెటీగలు స్వల్పంగా కుట్టడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

ధరల నియంత్రణలో విఫలం

మోత్కూరు : పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, విద్యుత్, నిత్యావసరాల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంట నూనెలు, కూరగాయల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి



పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గుండాల మండలం అభివృద్ధి చెందిందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు పట్టణంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని, బీజేపీని ప్రజలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆలేరు నుంచి గుండాలకు రూ.43కోట్లతో డబుల్ రోడ్డు, రూ.14కోట్లతో నిర్మాణం చేసిన పల్లెపహాడ్, సుద్దాల బ్రిడ్జి పూర్తి కావొచ్చిందన్నారు. అంబాల, పారుపల్లి, బ్రాహ్మణపల్లిలో రూ.15కోట్ల వ్యయంతో చెక్ డ్యాంలను నిర్మించడంతో వేసవిలో సైతం చెరువులను తలపిస్తున్నాయన్నారు. పార్టీలో చేరిన వారిలో అంబాలకు చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు నర్రముల మైసయ్య, మాజీ ఉపసర్పంచ్ నర్రముల బాలయ్య, చిన్న ఎల్లయ్య, మజ్జిగ సాగర్, మధు, భిక్షమయ్య, బ్రాహ్మణపల్లికి చెందిన సంపతి మల్లారెడ్డి, తాళ్లపల్లి కిష్టయ్యగౌడ్, రాములు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, సెక్రటరీ జనరల్ సంగి వేణుగోపాల్, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, జెడ్పీటీసీ లక్ష్మీరాములు, ఎంపీపీ అమరావతి శోభన్‌బాబు, కన్వీనర్ పాండరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఓబీసీ మోర్చా జిల్లా ప్రభారి బందారపు లింగస్వామి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పల్లెపల్లెకు ఓబీసీ-ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలంతా రానున్న ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలవాలన్నారు. ఓబీసీ మోర్చ మున్సిపల్ అధ్యక్షుడు గోశిక రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు వెంకటేశం, భిక్షమాచారి, అశోక్, పురుషోత్తం, కృష్ణ, శ్రీనివాస్‌చారి, రామాచారి, వెంకటేశం, గోవర్ధన్ రెడ్డి, దుర్గయ్య, మురళి, గణేష్, గోశిక భావనాబుషి, అచ్చయ్య, గణేష్, శివశంకర్ పాల్గొన్నారు.

ఆస్పత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : పట్టణంలో నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రి శంకుస్థాపనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఈ నెల 18న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.36కోట్ల నిధులతో ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్ విండో, గ్రంథాలయ, షాదీఖానా చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, ఊడుగు మల్లేష్, ఎండీ.ఖలీల్, ఆసుపత్రి సూపరింటెంట్ అలివేలు, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, వైద్యుడు పాండురంగం, నాయకులు సుర్కంటి నవీన్‌రెడ్డి, భీమిడి రాంరెడ్డి, బొడిగె బాలకృష్ణ, తాడూరి పరమేష్, గంగరాములు, కట్కూరి కిరణ్, తదితరులు ఉన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

రాజాపేట : మండలంలోని సింగారం నుంచి రాజాపేట మీదుగా యాదగిరిగుట్ట వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రోడ్డు పనులను మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, సర్పంచ్‌లు ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి, టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎర్రగోకుల జశ్వంత్ పరిశీలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన పల్లా లక్ష్మీనర్సిరెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పర్వతం అశోక్ అందజేశారు. మోటె అంజయ్యకు మంజూరైన రూ.54 వేలు, మూటపురం సురేశ్‌కు రూ. 28వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పరమేష్, సంపత్, రామకృష్ణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

మండలంలోని రాంలింగంపల్లి గ్రామానికి చెందిన రమావత్ క్రితికకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ రాములునాయక్, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ నర్సింహ, శ్రీశైలం, మల్లేశ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం): చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. మండల కేంద్రంలో మన యోగ్ ఫౌండేషన్ సహకారంతో ఫ్యూచర్ క్రాప్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాలు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఏఎస్ఐ సైదులు, రైతు సమితి జిల్లా సభ్యులు కోరె భిక్షపతి, బీజేపీ జిల్లా కార్యదర్శి బొబ్బల ఇంద్రారెడ్డి, శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కోరె మల్లేశం, సూర్యప్రకాష్, మజ్జిగ నరేష్, రాజు, రాగటి మత్స్యగిరి, సిబ్బంది నరేష్, శివకుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామానికి చెందిన రైతు సురుపంగ లక్ష్మయ్య(47) గురువారం మృతి చెందింది. చందుపట్ల పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి మృతుడి కుటుంబానికి రూ. 30 వేలు ఆర్థికసాయాన్ని చైర్మన్ మండడి లక్ష్మీనరసింహరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు భూర్గు సౌజన్య, లక్ష్మి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన చిలుకమర్రి కనకాచారిని గురువారం జంగారెడ్డిపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పిశాటి అంజిరెడ్డి , బద్దం నరసింహ రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.

ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని 12వ వార్డు కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్ అన్నారు. వార్డు పరిధిలో గురువారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కంటి పరిక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగ్త నాయక్, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నర్సింహులు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రాజయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో గురువారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుకుమార్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

రామన్నపేట : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వనం హర్షిని అన్నారు. గురువారం రామన్నపేట బాలికల సంక్షేమ వసతిగృహంలో జరిగిన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వసతిగృహ అధికారిణి రాజాలుబాయి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మోటకొండూర్: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ పైళ్ల ఇందిర అన్నారు. గురువారం మండలంలోని వర్టూర్ గ్రామంలో మండల ప్రజాప్రతినిధులు అధికారులకు స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్-2 శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, వర్టూర్ గ్రామసర్పంచ్ సుదగాని సత్తమ్మ, ఎంపీఓ కిషన్, జిల్లా ఎస్‌బీఎం టీం కో-ఆర్డినేటర్లు మురళీ, నాగరాజు, మాస్టర్ ట్రైనర్ హెడ్ మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది స్వామికి సన్మానం

యాదగిరిగుట్ట: భువనగిరి అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకమైన యాదగిరిగుట్టకు చెందిన న్యాయవాది గుడ్ల స్వామిని గురువారం స్థానిక ఆర్టీసీ ఉద్యోగులు సన్మానిచారు. సన్మానించిన వారిలో ఉద్యోగులు ఇంజ జాకబ్, గాదే లక్ష్మయ్య, వై.స్వామి, బొట్ల కృష్ణ, నర్సింగ్, స్వామి, దండు నరేష్ తదితరులున్నారు.

భువనగిరిలో మాతం ప్రదర్శన



మాతం ప్రదర్శనలో పాల్గొన్న షియా ముస్లింలు

భువనగిరిటౌన్ : భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో గురువారం మాతం ప్రదర్శన నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త అల్లుడు ఇమాం హజ్రత్ అలీ షాహదత్ (వర్ధంతి) పురస్కరించుకుని భువనగిరి పట్టణంలోని ఖాజీమోహల్లాలో మాతం ప్రదర్శన నిర్వహించారు. యువత హజ్రత్ అలీ త్యాగాన్ని స్మరిస్తు ఎదపై కత్తులతో బాదుకున్నారు. కార్యక్రమంలో సయ్యద్ రాజా హుస్సేన్, సయ్యద్ కాల్బే హుస్సేన్, లాయాఖ్అలీ పలువురు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.